www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 16 మే 2025

5



కోనసీమ

సూర్య బలిజ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక సూర్యబలిజ సంఘం అధ్యక్షులు భాస్కర్ల రామ కృష్ణ, సభ్యుల ఆధ్వర్యంలో గురు వారం స్థానిక గడియార స్థంభం సెంటర్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ చలివేంద్రాన్ని అమలాపురం పట్టణ సిఐ వీరబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం సూర్యబలిజ సంఘ నాయకులు మద్దుల రవి నాగేశ్వరావు, మద్దుల గోపాలకృష్ణ, కాశే సురేష్, యండమూరి శివకేశవ, పందిరి శ్రీనివాస్, ధరణికోట శ్రీను, కోటిపల్లి వీరబాబు, మద్దుల సత్యనారాయణ మూర్తి, గూడూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పట్టణ సిఐ వీరబాబు

తగ్గిన కొబ్బరి, వరి సాగు

- ఇబ్బందుల్లో వ్యవసాయం
- వాతవరణం, మానవ చేష్టలతో నష్టాలు
- నష్టాలబారిన పడుతున్న రైతులు

ప్రజాశక్తి - రాజోలు

అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా 17.191 లక్షల మంది జనాభా ఉన్నారు. వారిలో పురుషులు 8.62 లక్షలు, మహిళలు 8.58 వరుకు జనాభా ఉండగా 55 శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు.వాతావరణంలో మార్పులు, మానవ చేష్టలతో వ్యవసాయంలో రైతులు దెబ్బతింటున్నారు. పంట నష్టాలతో అప్పులపాలై కుటుంబంతో దివాలా తిస్తున్న పరిస్థితి నియోజకవర్గంలో ఎక్కువ ఉంది.జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయంలో వరిసాగు పైనే ఆధారపడి జీవిస్తున్నారు,కానీ మనవ చెస్తల తప్పిదం, ఇక్కడ పాలకుల వ్యవస్థలను సక్ర మార్గంలో పెట్టకపోవడంతో ప్రస్తుతం,వరి,కొబ్బరి రెండు పంటలు అద్వానంగా తయారైనాయి.

వరిసాగులో వడిదుడుకులు

రాజోలు, పి..గన్నవరం నియోజకవర్గాల్లో సుమారు 38వేల ఎకరాల్లో వరిసాగు విస్తీర్ణం ఉంది. ఈ విస్తీర్ణం ఏటా తగ్గుముఖం పడుతూ ప్రస్తుతం 23 వేల ఎకరాలకు చేరుకుంది. ప్రధానంగా రాజోలు నియోజకవర్గంలో 2014-15లోనే సుమారు 19వేల ఎకరాల్లో వరిసాగు ఉండగా ప్రస్తుతం పదివేల ఎకరాలకు చేరుకుంది. అంటే ఏటా సుమారు 500 ఎకరాల భూమిని అనుమతులు లేకుండానే స్థిరాస్తి వెంచర్లుగా, చేపలు, రొయ్యల చెరువులుగా మారుస్తున్నారు.సాగు సమయంలో సాగునీరు అందకపొగా,ఆదే సమయంలో ఆధునికీకరణ పనుల పేరుతో సాగునీటి ని నిలుపుదల చెయడంతో నారుమడులు పడక తిరా రుతుపవనాల వల్ల భారీ వర్షాలు కురవడం, తరువాత తుపాన్లు కారణంగా పంట నష్టపోవడం డెల్టాలో శివారు రైతులకు పరిపాటిగా మారింది. వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులకు కంటతడి మిగిలుస్తుంది. రబి,ఖరిఫ్ పంటలల్లో పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి విపత్తులతో తీవ్రనష్టం వాటిల్లుతుంది.దినికి తొడు రెండు పంటలు పండే పంటపోలాల మద్యలొ అక్రమ ఆక్వాసాగు చేపట్టడం వల్ల చుట్టూ ఉన్న పంటపొలాలు ఔడుబారి తీవ్ర నష్టాలను మిగులుస్తుంది.దీంతో పంట అన్నదాతకు కన్నీళ్లు మిగులుతున్నయి.


కొబ్బరి తోట


పంట కోస్తున్న వరి కోత యంత్రం

అన్ని అనర్థాలకూ ఇదే కారణం...

ఖరిఫ్ సిజన్ లోసాగునీరు ఆలస్యంగా ఇవ్వడమే మధ్య డెల్టాలో సాగు నష్టపోవడానికి కారణమవుతోంది. జూన్ 15 నాటికి నీరు విడుదల చేయడం వల్ల అక్టోబరు 20 తరువాత తుపాన్లబారిన పడి పంట నష్టపోవడంతో రైతులు రూ.కోట్లలో నష్టాలను చవిచూస్తున్నారు. తుపాన్ల నుంచి పంటను రక్షించుకునే ఉద్దేశంతో కొంతమంది రైతులు సాగు ఆలస్యం చేసి ఆగస్టు మొదటివారంలో నాట్లు వేస్తున్నారు. ఇలా చేయడం వల్ల డిసెంబరు నెలాఖరు నాటికి కాని కోతలు పూర్తి కావడం లేదు. దీంతో రబీసాగు ఆలస్యమవుతోంది. రబీ నాట్లు సంక్రాంతి తరువాత కూడా పడడం వల్ల ఏప్రిల్ 10 వరకు సాగునీరు విడుదల చేయాల్సి వస్తోంది. తమకు ఈ నెల 20 వరకు సాగునీరు విడుదల చేయాలని కొంతమంది రైతులు కోరుతుండడం చూస్తుంటే సాగు ఎంత జాప్యమవుతోందో అర్థం చేసుకోవచ్చు. ఖరీఫ్, రబీ ఆలస్యం కావడం వల్ల మూడో పంట అపరాలు సాగు లేకుండా పోతోంది. దీనివల్ల రైతులు అదనపు ఆదాయం కోల్పోవడమే కాకుండా భూసారాన్ని పెంచి పచ్చిరొట్ట ఎరువులకు దూరమవుతున్నారు. కాలువలను ఆలస్యంగా మూసివేయడం వల్ల అటు ఇరిగేషన్ శాఖాధికారులు సైతం ఆధునికీకరణ పనులను ఆశించిన స్థాయిలో చేయడం లేదు. ఈ అనర్థాల నుంచి గట్టెక్కాలంటే మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నా పట్టించుకునేవారు లేకపోవడంతో ప్రతి సంవత్సరం నష్టలను చవిచుస్తున్నారు.

కొబ్బరి కి నిలకడలేని ధర:

ఉమ్మడి జిల్లాలో 1.25లక్షల ఎకరాలలో కొబ్బరి పంట ఉంటే 70 శాతం కోనసిమలో ఉంది.ఈ పంటకు కూడా ధర నిలకడ లేకపోవడం తో రైతులు నిత్యం సతమతమవుతూ పెట్టుబడులు కుడా రాక దివాలా తిస్తున్నారు. కొబ్బరి దిగుబడులు ఎక్కువగా ఉంటే ధర పైసల్లో ఉంటుంది.దిగుబడులి తగ్గే సరికి ధర ఆశాజనకంగా ఉంటుంది. ఒక వెళ కొబ్బరి ధర పెరిగినప్పటికీ. ఉన్నా వ్యాపారస్థులు సిండికెట్ అయ్యి ధర రైతుకు దక్కకుండా చేస్తున్నారు. కొందరు స్వార్థం కోసం కొబ్బరి తోట ను విచక్షణారహితంగా నరికిపారేసి లేఔట్లు వేస్తు రియలేస్టేట్ పై మొగ్గ చూపుతున్నారు.దీంతో జిల్లాలో కొబ్బరి సాగు ప్రస్తుతం తగ్గింది.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోరుతూ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మండలంలో జయప్రదం చేయాలని ప్రజాసంఘాలు నాయకులు పిలుపునిచ్చారు. గొల్లవిల్లిలో గురువారం సిఐటియు నాయకురాలు పి.బేబీ గంగారత్నం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గుదే దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం కరోనా సమయంలో చర్చ లేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలుకై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారత దేశంలోని యావత్ కార్మికవర్గం సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు.కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుడు కూడా కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దుచేసిన తర్వాత భారతీయ కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని అన్నారు.హైర్ అండ్ ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ఆప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని అన్నారు.చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్ని కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభాల కోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తం లేకుండా పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె ప్రాముఖ్యత వివరిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దోనిపాటి విజయలక్ష్మి, కోటుం వెంకటేశ్వరరావు, దోనిపాటి రెడ్డి,మామిడిపల్లి శ్రీనివాసరావు,బాలా మణి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.


గొల్లవిల్లిలో కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

ఇరిగేషన్ పనులపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - మండపేట

నీటి సంఘాల ప్రతినిధులు ఇరిగేషన్ పనులపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. గురువారం మండపేట టిడిపి కార్యాలయంలో నీటి సంఘాల అధ్యక్షులు, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ మండపేట నియోజకవర్గానికి సంబంధించి నీటి సంఘాల వారంతా వారి పరిధిలో జరుగుచున్న ఇరిగేషన్ పనులపై అవగాహన కలిగి ఉండాలని,అధికారులు ఏ పనులకు ప్రతిపాదనలు పంపుతున్నారు. శాంక్షన్ ఏ పనులకు వచ్చినవి అన్న విషయాలను తప్పకుండా తెలుసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోకపోతే ముఖ్యమైన పనులను చేయించుకునే అవకాశం ఉండదన్నారు. నీటి సంఘాల అధ్యక్షులు మండలానికి ఇద్దరు చొప్పున భాధ్యత తీసుకుని ఇరిగేషన్ కు సంబంధించిన ప్రతీ విషయాన్ని తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు మండపేట నియోజవర్గం నకు శాంక్షన్ అయిన ఇరిగేషన్, డ్రెయిన్ పనులను నీటీ సంఘాల ప్రతినిధులకు వివరించారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి రూ.1.16 కోట్లు, డ్రెయిన్ల పనులకు సంబంధించి రూ.1.19 కోట్లు శాంక్షన్ అయినట్లు అధికారులు తెలిపారు. పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశం లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకష్ణ, మండపేట మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, నీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అధికారులతో ఎంపీ హరీష్ సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ భూ సేకరణ తదితర అంశాలపై దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ రీజనల్ మేనేజర్, చీఫ్ ఇంజినీర్లతో విజయవాడలోని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ గురువారం సమావేశమయ్యారు. ఎంపీ మాట్లాడుతూ సమావేశంలో పలు అంశాలపై చర్చించామన్నారు. భూ సేకరణలో ప్రక్రియలో ఎదురైన లోటుపాట్లను, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రైల్వే అధికారులతో ప్రస్తావించడం జరిగిందన్నారు.రైతులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో వారికి తగ్గ పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. భూ సేకరణ సంబంధిత అవార్డుల జారీ తదితర అంశాలపై చర్చలు జరుగుతున్నాయన్నారు. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులను సన్నద్ధం చేసినట్లు ఎంపీ హరీష్ పేర్కొన్నారు. అలాగే ద్వారపూడి రైల్వే స్టేషన్ సౌకర్యాలపై ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు ఇటీవల రైల్వే స్టేషన్ ను పరిశీలించడం జరిగిందని అక్కడ విషయాలను రీజనల్ మేనేజర్కు హరీష్ వివరించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రైల్వే శాఖ అధికారులు ప్రత్యేక బృందాన్ని ద్వారపూడి రైల్వే స్టేషన్ పరిశీలనకు పంపిస్తామని వారి సూచనల మేరకు చర్యలు తీసుకుని ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రైల్వే ఉన్నతాధికారులు తెలియజేసినట్లు ఎంపీ హరీష్ వెల్లడించారు.


మాట్లాడుతున్న ఆర్పిఐ జాతీయ కార్యదర్శి లోక్

సమస్యల పరిష్కారంలో సర్కారు విఫలం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పిఐ)జాతీయ కార్యదర్శి డి.బి.లోక్ విమర్శించారు. మండల ంలోని తీర గ్రామాలలో గురువారం ఆర్పిఐ కార్యకర్తలతో లోక్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు అలాగే గ్రామాల్లో విద్యుత్ లో వోల్టేజ్ వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. అనంతరం లోక్ విలేకరులతో మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కరించడంలోనూ గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడంలోనూ పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. ఇది పేదల వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శించారు. తీ ర గ్రామాల్లోనూ తాగునీరు, విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించా లన్నారు. ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని అందించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే ఉపాధి కూలీల కనీస వేతనాలు పెంచాలన్నారు. సమావేశంలో ఆర్పిఐ నాయకులు దోనిపాటి అశోక్ చక్రవర్తి, కొంకి వెంకట బాబ్జి, దోనిపాటి గౌతమ్ కుమార్, పండు రాజేష్, దోనిపాటి కొండ, వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



ఘనంగా కాటన్ జయంతి


అమలాపురం నీటిపారుదల శాఖ కార్యాలయంలో కాటన్ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

సర్ ఆర్థర్ కాటన్ జయంతి జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం: వాకర్స్ హెల్త్ క్లబ్, అమలాపురం అధ్యక్షుడు బోనం సత్య వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టిఆర్ మార్గ్ సమీపంలోని నీటిపారుదల శాఖ ప్రాంగణంలో వున్న కాటన్ మహాశయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు మన ఉభయ గోదావరి జిల్లాలు సస్య శ్యామలం కావటానికి మూల కారకుడని నాగార్జున సాగర్ డామ్ నిర్మాణం లో కూడా ఆయన పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ నాగేంద్ర, ఏరియా కార్యదర్శి నూకల సత్య నారాయణ, శిస్టా శ్రీహరి, వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర రావు, యర్రమిల్లి సత్య నారాయణ మూర్తి, గోటేటి గంగాధర్, చింతలపూడి సత్తిబాబు, కుడుపూడి త్రినాథ్, వలవల శివరావు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** నియోజకవర్గం నీటి పారుదల శాఖ కార్యాలయంలో కాటన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డిఇ వెలగ రామకృష్ణ మాట్లాడారు. గోదావరి డెల్టాకి ఆద్యం పోసి, పంట సిరుల ను కాపాడిన , వృథాగా పోయే నీటిని వడిసి పట్టిన మహనుభావుడు కాటన్ జయంతి జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు ఈ సందర్భంగా నీటిపారుదల లస్కర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, ఇరిగేషన్ ఎఇ వి.సుజాత, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.**రాజోలు:** కృష్ణా, గోదావరి నదుల నీరు వృథాగా సముద్రం పాలు కాకుండా బ్యారేజీల నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతాలను సస్య శ్యామలం చేసిన సర్ ఆర్థర్ కాటన్ ధన్యజీవి అని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం కాటన్ 222వ జయంతిని రాజోలు ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజోలు ఇరిగేషన్ కార్యలయం వద్ద నెలకొల్పిన కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లో పట్టెడన్నం తింటున్నామంటే కాటన్ మహాశయుని చలవేనన్నారు. అటువంటి మహనీయుడిని జీవితంలో మర్చిపోలేమన్నారు. కార్యక్రమంలో డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్, డిసి ఛైర్మన్ పినిశెట్టి బుజ్జి, నాయకులు దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి, గుబ్బల ఫణి, కట్నా రాజు, అడబల విజయ్, రావి మురళీ, జి.తాతాజీ, కోళ్ల బాబీ, రాపాక మహేష్ కుటమి నాయుకులు పాల్గొన్నారు. **మండపేట:** లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసి గోదావరి జిల్లాలు దేశానికే అన్నపూర్ణగా పేరుతెచ్చిన ఘనత అపర భగీరథుడు సర్ అర్థర్ కాటన్కే దక్కుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం మండపేట బైపాస్ రోడ్డు సమీపంలో సర్ అర్థర్ కాటన్ విగ్రహం వద్ద వల్లూరి పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతిలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని కాటన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా వేగుల్ల మాట్లాడుతూ గోదావరి ప్రాంతాన్ని ధాన్యాగారంగా మార్చిన ఘనుడు కాటన్ దొరే అని కొనియాడారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించి గోదావరి వాసుల మదిలో అజరామరంగా నిలిచిపోయారన్నారు. ఆరోజుల్లో ఆయన చేతి కర్రతో గీచిన గీతలు డెల్టా కాలువలయ్యాయని అన్నారు. ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి గోదావరి జిల్లాలకు పునర్జీవం ప్రసాదించిన అపర భగీరథుడిగా కాటన్ చరిత్రలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మండపేట మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, కాటా గోపి, చంద్రు అగస్త్యరాజు, వల్లూరి వీరవెంకట సత్యనారాయణ, వల్లూరి సత్యనారాయణ, మెర్ల అబ్బు, రెడ్డి భాస్కరరావు, పుల్లేటికుర్తి ఆనంద్, యరమాటి సత్యనారాయణ, తదితరులు, పాల్గొన్నారు


రామచంద్రపురం నీటిపారుదలశాఖ కార్యాలయంలో లస్కర్లకు సన్మానం


కాటన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాజోలు ఎంఎల్ఎ దేవవరప్రసాద్


మండపేటలో కాటన్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

సంపద కేంద్రాలతో ఆర్థిక పరిపుష్టి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సంపద తయారీ కేంద్రాలతోనే పంచాయతీల ఆర్థిక పరిపుష్టి సాకరమౌతుందని జిల్లా పంచాయతీ అధికారి డి.శాంత లక్ష్మి పేర్కొన్నారు మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు గురువారం ఎండిఒ టిఎస్.వెంకటాచార్య అధ్యక్షతన చెత్త నుండి సంపద కేంద్రాల పై జరిగిన సమీక్షా సమావేశంలో డిపిఒ శాంత లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో ప్రతీ రోజు ఇళ్ల నుంచి సేకరించే తడి, పొడి, హానికర చెత్తలను శాస్త్రీయ విధానంలో హానికర చెత్తలను వేరు చేస్తేనే ప్రాసిసింగ్ చేయడం సులభతరం అవుతుందన్నారు.ముఖ్యంగా తడి చెత్త నుండి ఎరువులు, వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేయవచ్చునని, పొడి చెత్తను రీ సైక్లింగ్ చేయడం ద్వారా వాతావరణాన్ని కాపాడవచ్చునని అన్నారు. అలాగే హానికరమైన చెత్త అంటే డైపర్స్, శానీటరీ నాప్కిన్స్, వినియోగించిన సిరంజిలు, సూదులు, వ్యర్థ పదార్థాలు వంటి వాటిని రెడ్ డస్ట్ బిన్ లలో వేసి ఇంటింటికి వచ్చే చెత్త వాహనాలల్లో వేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం సాధించేందుకు ప్రజలు సహకరించే విధంగా ప్రజలకు అవగహన కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి బొజ్జిరాజు, మండల పరిషత్ పరిపాలన అధికారి తులసి కృష్ణ, డిప్యూటీ ఎంపిడిఒలు సిహెచ్.లక్ష్మి కళ్యాణి, మమత, వి.స్పర్జన, ట్రయినింగ్ రిసార్స్ పర్సన్ బీమేశ్వరి, కిరణ్ లతో పాటు నియోజకవర్గ పరిధిలోని కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ పోలవరం మండలాల గ్రేడ్ 1 టూ 6 పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ డి.శాంత లక్ష్మి


ముక్తేశ్వరంలో ధాన్యం ట్రాక్టర్లతో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన

ప్రజాశక్తి - అయినవిల్లి

ముక్తేశ్వర సెంటర్లో టార్గెట్స్ అయిపోయాయని రైతులు పండించిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయడం లేదంటూ ధాన్యం ట్రాక్టర్లుతో రైతులు నిరసన వ్యక్తం చేశారు ఆరుగలం కష్టించి ధాన్యం పండించిన రైతులకు పంట చేతికి వచ్చే దశలో భారీ వర్షాలుతో నష్టపోతుంటే దానికి తోడు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో కన్నీరు, ఆత్మహత్య తప్ప మరొకటి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వీరికి మద్దతుగా పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పార్టీ శ్రేణులు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులు పరిస్థితి మరి అధ్వానంగా తయారయిందని టార్గెట్లు లేవని ధాన్యం కొనుగోలు చేయక పోవడం దారుణ మన్నారు. తక్షణం టార్గెట్లు పక్కనపెట్టి రైతులు పండించిన ప్రతి ధాన్యంపు గింజను కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం భారీ ర్యాలీగా తరలి వెళ్లి కలెక్టరేట్లో వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో రైతులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కోరుమిల్లి లో ఉపాధి హామీ పనుల నిర్వహిస్తుండగా తేనెటీగలు దాడి చేయడంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. గురువారం శ్రీరామపురం వద్ద ఏటిగట్టు పై తుప్పలు తొలగిస్తుండగా తేనెటీగ పుట్ట కదిలి ఉపాధి హామీ కూలీలపై తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో చిన కోరుమిల్లికి చెందిన పలువురు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో కొండమూరి యేసు అనే ఉపాధి కూలీని కపిలేశ్వరపురం సిహెచ్సికి తరలించారు. వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ బాధితుడికి చికిత్స అందించగా పరిస్థితి నిలకడగా ఉందని,రెండు రోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు.

జగన్ను కలిసిన వైసిపి నేత కెఎస్ఎన్.రాజు

ప్రజాశక్తి-రాజోలు:

ఎపి మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డిని గురువారం రాజోలు వైసిపి సీనియర్ నాయకులు కెఎస్ఎన్.రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజోలు నియోజకవర్గంలో పార్టీ చేసే కార్యక్రమాలు రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసే అంశాలపై చర్చించారు.ని యోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అదేవిధంగా త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని జగన్ కోరినట్లు కెఎస్ఎన్.రాజు తెలిపారు.


జగన్తో కెఎస్ఎన్.రాజు

వెంకన్న ఆలయంలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మరియు పరిసర ప్రాంతాలలో యాత్రికుల భద్రత దృష్ట్యా ఉన్నతాధికారిలకు ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఎస్ఐ ఎస్.రాము ఆధ్వర్యంలో అమలాపురం బాంబు స్క్వాడ్ ఆలయాన్ని అణువణువు గాలించి తనిఖీలు నిర్వహించారు. ఇటీవల కాలంలో కాశ్మీర్ సంఘటన నేపథ్యంలో ఉగ్రవాదుల హెచ్చరిక ల దృష్ట్యా ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకుకుండా ఎక్కువగా ప్రజలు తిరిగి రద్దీగా ఉండే ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


తనిఖీలు నిర్వహిస్తున్న బాంబు స్క్వాడ్

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

వెంకన్న ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం అమలాపురానికి చెందిన కంచెర్ల నాగ వీర వెంకట సత్యనారాయణ, సూర్య లక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1.28 లక్షలు విరాళంగా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు అందజేశారు.

నేడు డెంగీ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం

నేడు శుక్రవారం జాతీయ డెంగీ దినోత్సవాన్ని పుర స్కరించుకుని వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు, నివా రించే మార్గాలను తెలుపుతూ విస్తృత ప్రచారం చేస్తారని జెసి టి.నిషాంతి తెలిపారు. గురువా రం స్థానిక కలెక్టరేట్ నం దు ప్రచార బ్యానరును ఆమె ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియం త్రణ, ఆరోగ్య కుటుంబ సంక్షే మ శాఖ సంయుక్త ఆదేశాల మేరకు జాతీయ డెంగీ దినోత్స వాన్ని నిర్వహించ చాలన్నారు డెంగీ , దోమ ల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధిని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు మూడు పద్ధతులను పాటించి డెంగీని నివారించాలన్నారు. పరి శుభ్రతను పాటిస్తూ పాత్రలపై మూతలు ఉంచాలన్నారు ఇంటి చుట్టుపక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో పరిశీలించి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డెంగీపై అవగాహన కల్పించా లన్నారు. నివారణ పెరుగుతున్న డెంగీ కేసులను దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ జ్వరం గురించి అవ గాహన పెంచడానికి ఈ దోమల ద్వారా సంక్ర మించే వైరల్ వ్యాధికి వ్యతిరేకంగా నివారణ చర్యలను ప్రోత్సహిం చడానికి ప్రతి ఏడాది జాతీయ డెంగీ దినోత్సవం సమాజంలో చైతన్యం చురుకైన ఆరోగ్య సంరక్షణ చర్యలు బలమైన ప్రజారోగ్య మౌలిక సదుపాయాల అవస రాన్ని గుర్తు చేస్తుందన్నారు. డెంగీ జ్వరం వ్యాప్తిని ఎదుర్కోవడానికి నియంత్రిం చడానికి నిరంతర ప్రయ త్నాలను ప్రభుత్వాలు చేపట్టాయని అన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.దుర్గారావు దొర మాట్లాడుతూ డెంగీ దోమల ద్వారా సంక్రమించే వైరల్ గురించి అవగాహన కల్పించడానికి నివారణ, విద్య, ముందస్తు జోక్య వ్యూహాల ద్వారా సమిష్టి చర్యను ప్రోత్సహించ డానికి ఈ దినోత్సవాన్ని అంకితం చేయడమైనదన్నారు. డెంగీ జ్వరం వ్యాప్తిని నియంత్రించడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలు అవగాహన కల్పించడానికి నివారణ, ముందస్తు జోక్య వ్యూహాల ద్వారా సమిష్టి చర్యను ప్రోత్సహించడానికి వైద్య సంసిద్ధతకు కీలకమైన వేదికగా నిలుస్తుందన్నారు. ప్రాణాంతక వ్యాప్తిని నివారించడానిక పౌర సంస్థలను సమీకరించి, వ్యాధికి వ్యతి రేకంగా నివారణ పద్ధతులపై పౌరులలో సంసిద్ధతను మెరుగుపరచడానికి అప్రమత్తతను ప్రోత్సహించడానికి ఇదొక ప్రయత్నమన్నారు. ప్రమాదకరమైన డెంగీ నుంచి రక్షణ పొందేందుకు. డెంగీ గురించి అవగాహన పెంచడానికి డెంగీ నివారణ దినోత్సవం రోజున వ్యాధి నిఫూ కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలన్నారు. గుర్తింపు విషయంలో అనుసరించాల్సిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పచార బ్యానరును ఆవిష్కరిస్తున్న జెసి టి.నిషాంతి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలోని గ్రామన్ బ్రిడ్జి సమీపంలో బైకును ఇసుక లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో బైక్‌పై వెళు తున్న మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం పట్టణంలోని జగనన్న లేఅవుట్‌లో నివాసం ఉంటున్న దొనసపూడి సుధ తన కుమారుడితో కలిసి బైక్‌పై కొవ్వూరు బయలుదేరింది. గామన్ బ్రిడ్జి సమీపానికి వచ్చే సరికి ఎదురు వస్తున్న ఇసుక లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న సుధ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల అతన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని సిఐ పి.విశ్వం సందర్శించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

60 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - కోరుకొండ

సారాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయడంతోపాటు, 60 లీటర్ల నాటు సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ముందస్తు సమాచారంతో మండలంలోని గాడాల శివారులో పోలీసులు మోటారు వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో రాజమహేంద్రవరం రూరల్‌కు చెందిన కోమటి గోవిందు ద్విచక్రవాహనంపై సారాను తరలిస్తుండగా అరెస్టు చేశారు. అతని నుంచి 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కూన నాగరాజు తెలిపారు. కోమటి గోవిందును కోర్టుకు తరలించగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో 18 నెలల జైలు

ప్రజాశక్తి - కాకినాడ

చెల్లని చెక్కు కేసులో నిందితుడు దూడల శ్రీనివాసరావుకు 18 నెలలు జైలు శిక్ష, బాధితులకు రూ.3.60 కోట్ల పరిహారం చెల్లించాలని కాకినాడ 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్.ఉషా లక్ష్మీకుమారి తీర్పు ఇచ్చినట్టు న్యాయవాది ప్రతాప్‌కుమార్ తెలిపారు. పరిహారం చెల్లించని పక్షంలో అదనంగా 4 నెలల 15 రోజులు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చారన్నారు. మరొక కేసులో అదే నిందితునికి18 నెలలు జైలు శిక్షతో పాటు బాధితులకు రూ.1.40 కోట్ల పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చినట్టు తెలిపారు.

ఉపాధి కూలీకి పాము కాటు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

పాము కాటుకు పాధి హామీ పనులు చేస్తున్న మహిళ గురైంది. గురువారం పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న పోటు పాటు కాల్వ వద్ద ఉపాధి కూలీలు పని చేస్తున్న సమయంలో జగడం సరస్వతి అనే కూలీని గుర్తు తెలియని పాము కాటు వేసింది. ఆమె వెంటనే కేకలు వేయడంతో తోటి కూలీలు టి.కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు చికిత్స అందించిన అనంతరం ఇంటికి పంపించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని పలు వాహనలు తనిఖీలు చేసి మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు సిఐ శ్రీనివాస్ తెలిపారు.గురువారం స్థానిక ఉప్పాడ బస్టాండ్ వద్ద సిఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో తాగి వాహనం నడుతున్న ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి చాలానాలు విధించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - కాజులూరు

పెనుమళ్ళలో బైక్‌పై వెళ్తున్న మహిళ మెడలో నుంచి ఇద్దరు యువకులు బంగారు గొలుసును చోరీ చేశారని గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ తెలిపారు. అంద్రంగికి చెందిన దంపతులు బండారు త్రిమూర్తులు, సూర్యకాంతం కాకినాడకు బైకుపై తెల్లవారుజామున వెళ్తుండగా పెనుమళ్ళ గ్రామ శివారులో ఇద్దరు యువకులు బైకుపై వచ్చి సూర్యకాంతం మెడలో ఉన్న 52 గ్రాముల పుస్తెలతాడు, నల్లపూసలు తెంపుకుని వెళ్ళిపోయారురు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రమణక్కపేట పంచాయతీ శివారులో గురువారం సారా బట్టీలపై దాడులు నిర్వహిం,ఇ 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు కొత్తపల్లి ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. సారా తయారీకి ఉపయోగించిన బెల్లపు ఊట సామగ్రిని స్వాధీనం చేసుకొని సారా కాస్తున్న అనసూరి శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఆర్‌టిసి బస్ సర్వీసు పునరుద్ధరణ

ప్రజాశక్తి-కాకినాడ

గతంలో యు.కొత్తపల్లి నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రి వరకూ నేమాం, వాకలపూడి మీదుగా బీచ్ రోడ్డులో నిర్వహించిన ఆర్‌టిసి బస్సు సర్వీసును గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ ఆదేశాలతో పునరుద్ధరించారు. యు. కొత్తపల్లి వాసులు తమ సమస్యను పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వెంటనే స్పందించి కాకినాడ డిపో ద్వారా బస్సు సర్వీసును తక్షణం పునరుద్ధరించాలని ఆదేశించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి గురు వారం హైదరాబాద్‌కు చెందిన సలాది అజిత్ వీర్ కుటుంబ సభ్యులు రూ. 20వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారా యణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు.



చెముడులంకలో ఎంఎల్ఎ బండారు పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ఘనంగా ఎంఎల్ఎ సత్యానందరావు పుట్టినరోజు

ప్రజాశక్తి - యంత్రాంగం

కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. **ఆలమూరు:** ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పుట్టినరోజు వేడుకలను చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపం వద్ద నిర్వహించారు.కార్యక్రమంలో జనసేన నేత నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు నాగిరెడ్డి వెంకటరత్నం, టిడిపి గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి రాంబాబు, ఆలమూరు డిసి అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, టిడిపి అమలాపురం పార్లమెంట్ రైతు అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బూసి విద్యా ప్రసన్న, మాజీ జడ్‌పిటిసి రామానుజుల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పుట్టినరోజు వేడుకల సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి, మాసాబత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** కొత్తపేట గ్రామ శివారు చిన్నమెరక గ్రామంలో ఉపాధి కార్మికుల మధ్యన గుబ్బల మూర్తి ఎంఎల్ఎ సత్యానందరావు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో గుబ్బల సుబ్రహ్మణ్యం, గుబ్బల వెంకటరమణ గుబ్బల వీర్రాజు, యల్లమెల్లి శ్రీను, రాయుడు ఏడుకొండలు. గుబ్బల శ్రీను. గుబ్బల భగవాన్.గుబ్బల ఏడుకొండలు, గుబ్బల నాగరాజు, బొక్కా త్రిమూర్తులు, యనమదల మంగా, గుబ్బల అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం**: నియోజకవర్గ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పుట్టినరోజు వేడుకలను మండలంలోని గ్రామాలలో నిర్వహించారు. పులిదిండి, ఆత్రేయపురం, లొల్ల, తదితర గ్రామాల్లో గురువారం కేకులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ర్యాలి పిహెచ్‌సి, ఊబలంక మదర్‌థెరిసా ఆశ్రమంలో టిడిపి ఆధ్వర్యంలో నాయకులు పండ్లు పంపిణీ చేశారు.

పాలిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యంత్రాంగం

పాలిసెట్‌లో వివిధ ప్రయివేటు పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. వీరికి ఆ పాఠశాలల యాజమాన్యాలు గురువారం అభినందనలు తెలియజేశారు. **అంబాజీపేట:** తొండవరం గ్రామానికి చెందిన బొంతు కార్తికేయ పాలిసెట్ లో 182 వ ర్యాంక్, ఎపిఆర్‌జెసిలో స్టేట్ 9వ ర్యాంకు సాధించాడు. తణుకు శశి వెలివెన్నులో 10 వ తరగతి పూర్తి చేసి సివిఎస్‌సిలో 500/467 సాధించినట్లు. తండ్రి బొంతు వెంకట సింహాచలం(చలం) తెలిపారు. టీవీ మెకానిక్ చేస్తూ చదివించానని చలం తెలిపారు. తల్లి రామలక్ష్మి గహిణి కార్తికేయ వారికి రెండో కుమారుడు ఈ సందర్భంగా కార్తికేయ మాట్లాడుతూ ఐఐటీలో ర్యాంకు సాధించాలని, అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ) అవ్వాలని లక్ష్యంతో ఉన్నానని తెలిపాడు కార్తికేయకు పలువురు అభినందనలు తెలిపారు. **అమలాపురం:** పాలిసెట్ ఫలితాల్లో అమలా పురం ఆదిత్య పాఠశాల గొల్లగూడెం విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎన్.కౌశికి నాగ శ్రీ 118మార్కులతో జిల్లా 3వ ర్యాంక్ (రాష్ట్ర స్థాయిలో 85వ ర్యాంక్) సాధించింది. పి.ప్రసీద 116 మార్కులు (రాష్ట్రస్థాయిలో 401ర్యాంక్), పి.రోహిత్ 114 మార్కులు (రాష్ట్ర స్థాయిలో 559ర్యాంక్), డి.వల్లీ అమలేశ్వరి 112 మార్కులు, వై.జోషిక 111మార్కులు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు, పాఠశాల ప్రిన్సిపల్ కె.లక్ష్మీ దేవి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న 'ఆదిత్య' యాజమాన్యం

ఎంఎల్‌సి బొమ్మి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- అల్లవరం

ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ పుట్టినరోజు వేడుకలు గోడి గ్రామంలో క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, అభిమానులు, అభిమానులు, ఉద్యోగస్తులు దుశ్శాలువాలు, భారీ గజమాలతో ఇజ్రాయిల్ దంపతులను సత్కరించి భారీ కేక్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణము చెందిన ఓల్డేజ్ హోం నందు బొమ్మి నరసింహ మూర్తి మంగాయమ్మ ట్రస్ట్ ద్వారా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం వైసిపి కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, చెల్లుబోయిన శ్రీనివాసరావు, అల్లవరం ఎంపిపి ఇల్ల శేషగిరిరావు, ఒంటెద్ది వెంకయ్య నాయుడు, కొనుకు బాపూజీ, మట్టపర్తి నాగేంద్ర, వేగిరాజు సాయిరాజు, గువ్వల రాజేష్, వంగా గిరిజాకుమారి, సాధనాల శ్రీను, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** ఎంఎల్ సి బొమ్మి ఇజ్రాయిల్ ను సన్నవిల్లికి చెందిన ఎంపిటిసి సభ్యురాలు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి సత్కరించారు.గురువారం ఎం ఎల్ సి ఇజ్రాయిల్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ తో కలిసి గిరిజ కుమారి దంపతులు ఇజ్రాయిల్ కు దుశ్శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్‌సి ఇజ్రాయిల్ ను అభినందించిన వారిలో మండలానికి చెందిన గోపవరం ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, వైసిపి సేవాదళ్ జిల్లా వైస్ చైర్మన్ పెయ్యల రమణ, వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్ కుమార్, వైసిపి నాయకులు కుంచే స్వామి, కోరుకొండ కిరణ్ తదితరులు ఉన్నారు.



గోడిలో ఎంఎల్‌సి ఇజ్రాయిల్ దంపతులకు సత్కారం

అంగన్‌వాడీ కేంద్రంలో సంసిద్ధత ఉత్సవాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వెదురుమూడి బిసి ఏరియా అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సంసిద్ధత ఉత్సవాల కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వేసవి సెలవుల్లో పిల్లల మనోవికాసానికి సంబంధించి వారి తల్లిదండ్రుల సమక్షం పిల్లలకు యాక్టివిటీస్ నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి వెంకటలక్ష్మి, ప్రీస్కూల్ సంసిద్ధత కు, తల్లిదండ్రులకు, వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం.జానకి దేవి, వివిధ కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడలో ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2012 మధ్య ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 13 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. అలాగే పాఠశాలకు వారంతా వాటర్ డిస్పెన్సర్‌ను కొనుగోలు చేసి అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, దివాకర్, శ్రీనివాసు, రాజు, కృష్ణమూర్తి, చక్రవర్తి, లలిత, సబిత, సత్య కృష్ణవేణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న జొన్నాడ హైస్కూల్లో పూర్వ విద్యార్థులు

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

కొమరాడకు చెందిన సహచర విద్యార్థి దాసరి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబము ఆర్థిక ఇబ్బందులతో ఉండటం తెలుసుకుని 2004 - 2007 మధ్య రాజోలు ప్రభుత్వడిగ్రీ కళాశాలలో కలిసి చదువుకున్న సహచర విద్యార్థులు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అతని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకుడు రుద్రా శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు ఏడిద నాగేశ్వరరావు, రుద్రాస్వామి నాయుడు,త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు .



పంపిణీ చేస్తున్న ఎస్‌సి సెల్ నాయకులు

రొట్టెలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - అయినవిల్లి

పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మోర్త సత్తిబాబు ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్ పళ్ళు బిస్కెట్లు పంపిణీ చేశారు.గురువారం విలస గ్రామంలోని న్యూలైఫ్ సెంటర్‌లో ఎంఎల్ఎ పుట్టినరోజు జరిపారు. ఈ సందర్భంగా నియోజక లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ మాట్లాడుతూ ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ రెట్టించిన ఉత్సాహంతో నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితం కావాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మోర్త సత్తిబాబు, గుమ్మల్ల సాగర్, బడుగు వెంకటేష్, చోడేలోవరాజు, పంబల కష్ణ, మద్దా సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

పత్రికా ప్రకటన

Roc. No.3987/2022-G1 **Dt.15-05-2025**

AP బిల్డింగ్ రూల్స్-2017 (సవరించబడిన) నియమం 167 మరియు 168 కింద అందించబడిన అధికారం ప్రకారం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా పట్టణ స్థానిక సంస్థలు రోడ్డు విస్తరణ వంటి ప్రజా ప్రయోజనాల కోసం ఏదైనా ప్రైవేట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి హక్కుల బదిలీని (TDR) ఉపయోగించుకుంటున్నాయి.

దిగువ జాబితా చేయబడిన TDR లు వివిధ రహదారుల కోసం / కొత్త రహదారి కోసం / రహదారి విస్తరణ కోసం / పబ్లిక్ పర్పస్ కోసం TDR బాండ్లను జారీ చేయాలని ప్రతిపాదించబడింది.

Sl. No.	Name of the Land Owner (SRI / SMT)	D.No/ T.S. No / R.S. No.	Name of the Village	Door No.	Extent of the site Affected / Required (In Sq.Mts)	Status of the land (Vacant / Building)
Road Widening of Morampudi Road from Shelton Hotel Junction to Tilak Road Junction to a width of 80'-0"						
1	M.Parasuram, S/o.Apparao	273/1	Rajahmundry	77-8-5	71.50	Shed
2	Cherukuri Apparao, S/o. Satyam	275/2	Rajahmundry	Near D.No. 78-03-08/1	38.09	Vacant
3	P.V.Raghavarao, S/o. Rattaiah	269	Rajahmundry	87-1-21/1	18.23	Shed
4	P.V.Raghavarao, S/o. Rattaiah	269	Rajahmundry	87-1-21/3	41.54	Vacant
5	P.Aditya, S/o. P.V.P.S.S.S.Kumar	312/1A	Rajahmundry	87-1-1/1A	92.55	Vacant
6	Karri Suryakantham, W/o. Krishna Reddy	273/1	Rajahmundry	77-8-1	19.68	Shed
Road Widening of Gadalamma Puntha Road from NH-216A to Tulip Apartment to a width of 80'-0"						
7	Sri Gorla Ramanaiah, S/o. G.Penchalaiah (South Side) R.D.P. No. 9	369/2B	Rajahmundry	Nil	59.34	Vacant
8	Sri Abhinav Jain, S/o. Anand Kumar Jain (South Side) R.D.P. No. 22	369/2B, 370/1	Rajahmundry	Nil	119.66	Vacant
9	Sri Chintalapati V.S.S.Raghurama Raju, S/o. Ch.Sanyasi Raju (South side) R.D.P. No. 23	365, 366, 367	Rajahmundry	Nil	70.23	Vacant
10	Sri Chintalapati V.S.S.Raghurama Raju, S/o. Ch.Sanyasi Raju (South Side) R.D.P. No. 24	365, 366, 367	Rajahmundry	Nil	76.55	Vacant
11	Sri Chintalapati Girija, W/o. Sanyasi Raju (South Side) R.D.P. No. 25	365, 366, 367	Rajahmundry	Nil	72.46	Vacant
12	Sri Duggirala Jyotsna, D/o. Venkata Satyanarayana (North Side) R.D.P. No. 46	426/2B10, 423	Rajahmundry	Nil	39.14	Vacant
Road Widening of Baba Nagar 3rd Street from Baba Nagar Junction to Narayanapuram Putta Layout Road to a width of 40'-0"						
13	Sri Kovvuri Ramireddy, S/o. Appareddy (late)	226/2 & Plot No.29/B	Rajahmundry	Beside 73-21-9/1A	185.80	Vacant
Road widening of East Railway Station Road from G.V.Nagar Junction to East Railway Station Parking Stand (Phase-III) to a width of 80'-0"						
14	Sri Boppana Apparao, S/o. B.Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	201.18	Vacant
15	Sri Boppana Apparao, S/o. B.Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	192.67	Vacant
16	Sri Boppana Krishna Murthy, S/o. B.Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	185.29	Vacant
17	Sri Boppana Krishna Murthy, S/o. B.Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	185.16	Vacant
18	Sri Boppana Brahmaji Rao, S/o. late B.Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	177.98	Vacant
19	Sri Boppana Brahmaji Rao, S/o. late B.Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	177.98	Vacant
20	Sri Boppana Ratnaji Rao, S/o. Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	195.31	Vacant
21	Sri Boppana Ratnaji Rao, S/o. Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	188.95	Vacant
22	Sri Boppana Satya Vara Prasad, S/o. Krishna Murthy (East Side)	1099/1B P	Hukumpeta	Nil	73.19	Vacant
23	Sri Polisetty Laxmi, W/o. Polisetty Kondaiah (East Side)	459/P	Hukumpeta	Nil	28.86	Vacant

అందువలన పై పేర్కొన్న 23 టిడిఆర్ బాండ్ల జారీ చేయు విషయమై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయము నుండి ఈ ప్రకటన జారీ చేయబడిన తేదీ నుండి 07 రోజులలోపు తమ అభ్యంతరాలు / సూచనలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా సమర్పించాలని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు పైన పేర్కొన్న టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయబడుతుంది.

సం/- **కమిషనరు,** నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం